RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :01 సంచిక :04 పేజీలు : 6 గురువారం 29 మే 2025

# టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నారా చంద్రబాబు నాయుడు మరోసారి ఎన్నికయ్యారు. కడపలో జరుగుతున్న మహానాడు వేదికగా టీడీపీ శ్రేణులు.. తమ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తెలుగుదేశం పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య ఈ విషయాన్ని మహానాడులో ప్రకటించారు. టీడీపీ మహానాడు రెండోరోజు వర్ల రామయ్య వేలాది మంది కార్యకర్తల సమక్షంలో అధ్యక్ష ఎన్నికల ఫలితాన్ని ప్రకటించారు. అనంతరం టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా..మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు చంద్రబాబుకు అభినందనలు తెలియజేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. 1995 నుంచి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.1995లో మొదటిసారిగా టీడీపీ పగ్గాలు చేపట్టిన చంద్రబాబు.. గత 30 ఏళ్లుగా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.




# నేతల సవాళ్లు, ప్రతిసవాళ్లు..



మన సాక్షి గొంతుక డెస్క్ సిర్పూర్‌లో నేతల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు కొనసాగుతున్నాయి. తుమ్మడి హట్టి ప్రాజెక్టుపై బహిరంగ చర్చకు రావాలంటూ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు మంగళవారం సవాల్ విసిరారు.ఎమ్మెల్యే సవాల్‌ను కోనప్ప స్వీకరించారు. ఉదయం 11 గంటలకు తుమ్మడి హట్టి వద్ద బహిరంగ చర్చకు ఇద్దరు నేతలు, వారి అనుచరులు సిద్ధమయ్యారు. అయితే కాగజ్ నగర్‌లో ఎమ్మెల్యే హరీష్ బాబును తుమ్మడి హట్టి వద్దకు వెళ్లకుండా ఆయన ఇంటి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. మరోవైపు కోనప్ప, ఆయన అనుచరులు కూడా అడ్డుకున్నారు.

# మేడిగడ్డ బ్యారేజ్‌పై ఎన్డీఎస్ఏ నివేదిక బూటకం



మన సాక్షి గొంతుక డెస్క్ మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీవల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టుకుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనం అని కేటీఆర్ పేర్కొన్నారు

# కేసీఆర్‌తో హరీశ్ రావు కీలక భేటీ..



మన సాక్షి గొంతుక డెస్క్ భారాస అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి భేటీ అయ్యారు. ఎర్రవల్లిలోని నివాసంలో ఆయన్ను కలిశారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసుల నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.కమిషన్ నోటీసులు, విచారణ సంబంధిత అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.


# రైల్వే సేవలన్నీ ఒకే యాప్‌లో..






మన సాక్షి గొంతుక డెస్క్ ఇండియన్ రైల్వే ప్రయాణికుల కోసం ఐఆర్‌సీటీసీ ఒకేయాప్‌లో అన్నిసేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దానిని సూపర్ యాప్ 'స్వరైల్'గా నామకరణం చేసింది.ఆండ్రాయిడ్, ఐవోఎస్ ప్లాట్‌ఫామ్ మొబైళ్లు వినియోగించే వారు ఈ సేవలు పొందే వీలుంది. యాప్‌లో ఇకనుంచిఐఆర్‌సీటీసీ , యూటీస్, రేల్ మదాద్, ఫుడ్ ఆన్ ట్రాక్ వంటి వేర్వేరు సేవలను 'స్వరైల్' యాప్ ద్వారా పొందవచ్చు.

# వరి మద్దతు ధర పెంచిన కేంద్రం



మన సాక్షి గొంతుక డెస్క్ వరి మద్దతు ధర పెంచిన కేంద్రంకేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ సీజన్ లో వరికి రూ. 69 మద్దతు ధరను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తాజా పెంపుతో క్వింటాల్ వరి మద్దతు ధర రూ.2300 నుంచి రూ.2369 కి చేరింది.కేంద్రంఎం ఎస్ పి కోసం రూ. 2.70 లక్షల కోట్ల రూపాయలు కేటాయించింది. అంతేకాకుండా రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్ల రూపాయలు కేటాయించింది. పెట్టుబడిపై రైతులకు 50 శాతం లాభం ఉండేలా నిర్ణయం తీసుకుంది.ప్రధాని మోదీ అధ్యక్షతన మే 28న భేటీ అయిన కేంద్ర కేబినెట్ 2025-26 మార్కెటింగ్ సీజన్‌కు ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 2025-26 మార్కెటింగ్ సీజన్ కోసం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను ఆమోదించింది కేంద్ర కేబినెట్. అలాగే బద్వేలు నెల్లూరు హైవే 4 లైన్ల నిర్మాణం, వార్దా బల్లార్ష హైవే 4 లైన్ల నిర్మాణం, రత్లాం నాగాడా హైవే 4 లైన్ల నిర్మాణం,రైతు సంక్షేమం కోసం ఇంట్రెస్ట్ సబ్వేషన్స్ స్కీంకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

# 4 ఎకరాలకు పైగా ఉన్న రైతులకు శుభవార్త



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అందించే రైతు భరోసా పథకంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. ఇప్పటివరకు 3.5 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు మాత్రమే ఈ పెట్టుబడి సాయం అందించగామరో పది రోజుల్లో 4 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ భూమి ఉన్న రైతుల ఖాతాల్లోనూ నిధులు జమ చేస్తామని మంత్రి వెల్లడించారు. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ.. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. గత ప్రభుత్వ రైతుబంధు పథకం స్థానంలో రైతు భరోసా పేరుతో ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ఆపరేషన్ కగారును తక్షణమే నిలిపివేయాలి..

### మద్రెడ్డి వెంకటరెడ్డి ఎంసిపిఐ పొలిట్ బ్యూరో సభ్యులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్



మన సాక్షి గొంతుక మే 28 హైదరాబాద్ ఎంసిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు 26,27 %డ%28 తేదీలలో సాయి కన్వెన్షన్ హాల్ వరంగల్ లో నిర్వహించబడినాయి. మూడవ రోజు అయిన ఈ రోజున మహాసభల ముగింపు సందర్భముగా ముఖ్యఅతిథిగా హాజరైన మద్రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసీలపై రాజ్య హింసను కొనసాగిస్తూ నక్సలైట్ల ఏరివేతను చేపట్టినామని చెబుతూ భారత పౌరులను పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపి కనీసం ఆ శవాలను కూడా వారి కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ఎంసిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభలు తీవ్రంగా ఖండిస్తూ తీర్మానించినాయి. తక్షణమే ఆపరేషన్ విరమించుకొని శాంతి చర్చలను జరిపి భారత పౌరుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేసినాయి. కేంద్రప్రభుత్వం ఇదంత అడవిలో ఉన్న ఖనిజ సంపదకు కార్పొరేట్ కంపెనీలు దోచుకునేందుకు ఆదివాసులు అడ్డుగా ఉన్నారని కుట్రతో చేస్తున్న ఆపరేషన్ అని మహాసభ ఆందోళన వ్యక్తం చేసినది. అదేవిధంగా కాశ్మీర్లో టెర్రరిస్టులు టూరిస్టులను కాల్చి చంపిన ఘటనను తీవ్రంగా ఖండించిన మహాసభ టెర్రరిస్టుల పేరుతో పాకిస్తాన్ పై ప్రకటించిన యుద్ధాన్ని ప్రజలలో దేశభక్తి అనే భావనను నెలకొల్పుతూ తమ అసమర్ధ పాలనను కప్పిపుచ్చుకునేందుకు బిజెపి ప్రభుత్వం ట్రంప్ చేతిలో కీలుబొమ్మలా వ్యవహరించిందనడానికి నిదర్శనంగా చూడవచ్చని మహాసభ అభిప్రాయపడింది. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ముఖ్యంగా రైతాంగానికి హామీ ఇచ్చిన పంటల కు గిట్టుబాటు ధరల చెల్లింపు చట్టం చేసి అమలు చేయడానికి పూనుకోవాలని ప్రతినిధులు డిమాండ్ చేసినారు బిజెపి ఇచ్చిన వాగ్దానం మేరకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు మాట దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలే ఊడిపోతున్నాయని మహాసభ ఆందోళన వ్యక్తం చేసింది ఇప్పటికైనా ప్రభుత్వ రంగ పరిశ్రమలను రక్షించి యువతకు హామీ ఇచ్చిన మేరకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలని మహాసభ తీర్మానించింది మరొక పక్కన తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్కార్ ఇచ్చిన హామీ రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకపోవడం ఎకరాకు 15000 రూపాయల పంట పెట్టుబడి సహాయం పూర్తి స్థాయిలో అందియకపోవడం రాష్ట్ర స్థాయిలో రైతుల పంటల మద్దతు ధర చెల్లించడం ధరల స్థిరీకరణ నిధి 5000 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయకపోవడం తెలంగాణ రైతాంగాన్ని తెలంగాణ సమాజాన్ని నిరుత్సాహానికి గురి చేస్తున్నది ఈ ప్రభుత్వంపై గ్రామీణ ప్రజల కు రోజు రోజుకు విశ్వాసం సన్నగిల్లుతున్నది అనడానికి పంచాయతీ ఎన్నికలకు భయపడుతున్న ప్రభుత్వ విధానమే ఇందుకు నిదర్శనంగా చూడవచ్చు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని మహాసభ డిమాండ్ చేసింది మహాసభలో ప్రజానాట్యమండలి కళాకారులు సంపత్ బృందం వారు ఆలపించిన గీతాలతో మహాసభ లో పాల్గొన్న ప్రతినిధులు అలరించినారు. అమరులకు జేజేలు పలికినారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ కేంద్ర నాయకులు మోర్తాల చందర్ రావు నర్ల చంద్రశేఖర్ పానుగంటి నరసయ్య మాదం తిరుపతి మాడిశెట్టి అరుణ్ కుమార్ తాటికొండ రవి మాలోత్ రాజేష్ నాయక్ సంద గణేష్ భాషిపాక రమేష్ బల్బుకూరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన,వ్యవస్థాపరమైనసమస్యలకు జమిలి ఎన్నికలు పరిష్కారం

### బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:




దేశంలో సుపరిపాలన,వ్యవస్థాపరమైనసమస్యలకు జమిలి ఎన్నికలు పరిష్కారం చూపుతాయని బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారి అన్నారు.స్థానిక విజయ ఫంక్షన్ హాల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారి విచ్చేసి మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక కి వచ్చిన డాక్టర్లు లాయర్లు అడ్వకేట్స్ టీచర్లకు ప్రొఫెసర్లకు ధన్యవాదాలు తెలియజేశారు.ఒకే దేశం ఒకే ఎన్నిక వలన ఎన్నికల నిర్వహణ వల్ల ప్రభుతానికి ఎలక్షన్స్ ఖర్చు తగ్గుతుంది.ప్రభుత్వ వనరుల పొదుపు అవుతుంది.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ఒకే సమయంలో పనిచేయడంతో సమన్వయం పెరుగుతుంది.అభివృద్ధి ప్రణాళికలు వేగంగా అమలు చేయబడతాయి.ఎల్లవేళలా ఎన్నికల వల్ల మార్కెట్ పై ప్రభావం పడకుండా స్థిరత్వం కలుగుతుంది.వ్యాపార పారిశ్రామిక అభివృద్ధికి సహాయపడుతుంది.వరుసగా ఎన్నికలు లేకపోవడం వల్ల నాయకులు ప్రజల సమస్యలపై మరింత దృష్టి పెట్టగలరు.పెట్టుబడుదారులకు స్థిరత్వం కలుగుతుంది.ఎన్నికల ద్వారా ప్రభుత్వాలకు పాలన నిలకడ లభిస్తుంది.దేశ ప్రధాని నరేంద్ర మోడీ 70 ఏళ్లలో పరిష్కారం కానీ సమస్యలను ఆర్టికల్ 370,ట్రిపుల్ తలాక్,వక్ఫ్ సవరణ చట్టం మొదలైన సమస్యలను పరిష్కార%శీ% చేసి దేశ ప్రగతికి తోడ్పడినారు.అదే విధంగా ప్రపంచంలో భారతదేశాన్ని ఒక గొప్ప ఖ్యాతికి తేవడం జరిగిందన్నారు.ప్రభుత్వాలకు సమయం వృధా కాకుండా సంక్షేమం సుపరిపాలన అందించడం సులువు అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్తినేని ధర్మరావు,సీతారాం నాయక్,విజయ రామారావు,నందా రెడ్డి,లేగ రామ్మోహన్ రెడ్డి,కెవి ఎల్ ఎన్ రెడ్డి,పజ్జూరి లక్ష్మీ నరసయ్య,ఉడుగుల రమేష్,శశిధర్ రెడ్డి,కల్నల్ మాచర్ల బిక్షపతి,కన్నా పర్శరాములు, చింతపండు కిరణ్,ప్రొఫెసర్ సీతారాములు,దేవరాయ ఎల్లయ్య,శ్రీమాన్ అంజిరెడ్డి,లక్ష్మారెడ్డి,నాగరాజు పెద్దోజు జగదీష్,భాగాల నవీన్ రెడ్డి,రవి సంతోష్ మహిపాల్ మహేష్ మహిళా నాయకురాలు తోకల ఉమారాణి,స్వప్న రెడ్డి,కత్తుల లక్ష్మి,మాలతి రెడ్డి,బొమ్మ కంటి అనిల్,నీరజ వివిధ మండల అధ్యక్షులు వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.






## ఇందిరమ్మ రాజ్యంలో తీరిన సొంత ఇంటి కల:

### సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ.

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

ఇందిరమ్మ రాజ్యం వచ్చాక గ్రామాల్లో పేదల సొంత ఇంటి కలలు నెరవేరుతున్నాయని సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ తెలిపారు.బుధవారం మహేశ్వరం మండలంలోని కోళ్ల పడకల్ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాలకుకోళ్ల పడకల్ విలేజ్ సెక్రటరీ ఆధ్వర్యంలో..సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ ఇందిరమ్మ లబ్ధిదారులైన కుమ్మరి జయమ్మ మరియు ఎర్రకోటమ్మ ఇంటి స్థలాలకు ముగ్గు పోసి శంకుస్థాపన కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ప్రోసిడింగులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యంలో పేదల కలలు సాకారం అవుతున్నాయని స్థానిక మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ కృషితో మొదటి విడతలు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశామని ఇంకా అనేక విడతల ద్వారా ఇండ్లు లేని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎలుకటి కృష్ణ మంగళ కిషోర్ సేవియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ సీట్ల భర్తీపై అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలి






మన సాక్షి గొంతుక/తెలంగాణ బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సెవెళ్ళ మహేందర్ గారు రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్ల భర్తీ ప్రక్రియలో జరుగుతున్న అనేక అవకతవకలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు విద్యార్థులకు అన్యాయం జరగకుండా ఉండేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఆయన నేతృత్వంలో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తంని కలుసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, డొనేషన్ల పేరిట తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతూ, కొన్ని కళాశాలలు ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయని ఆయన విమర్శించారు. విద్యా రంగం వ్యాపారంగా మారిపోతున్న ఈ పరిస్థితిని నియంత్రించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, అలాగే ఫీజు నియంత్రణ కమిటీలు కఠినంగా పని చేయాలన్నారు.ఇంజినీరింగ్ సీట్ల భర్తీ ప్రక్రియలో పారదర్శకత కోసం ఆన్‌లైన్ విద్యార్థులకు న్యాయం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు.విద్యా అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుండే గణేష్, ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి, ఫీస్ సెక్రసెక్రటరీ పిట్లం అవినాష్, స్టేట్ ట్రైనింగ్ సెల్ కన్వీనర్ చిల్కూరి సుధీంద్ర, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సౌరభ్, ఉదయ్ చంద్రశేఖర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రవణ్, కార్యకర్తలు సచిన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా

### నిరుపేదలకు ఇల్లు కలలు సాకారమవుతున్నాయి

మన సాక్షి గొంతుక/ నల్లవారి పెల్లి గ్రామం, మాడుగుల మండలం,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా పేద ప్రజలకు స్వంత ఇంటి కల నిజం అవుతోంది. ఈ క్రమంలో మాడుగుల మండలంలోని నల్లవారి పెల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల ప్రొసీడింగ్‌లను పంపిణీ చేశారు.గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ హరికృష్ణ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంపత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులు కె.పెద్దయ్య, మార్పాకుల వెంకటయ్య, దార్ల దేవేందర్, ఇటికాల వెంకట్ రెడ్డి, వరికుప్పల మైబు సమన్వయంతో నిర్వహించారు.ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేద ప్రజల జీవితం మెరుగుపడుతోందని నేతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏ.కుల అంజమ్మ, తెలుగమల్ల ఇందిరా, కొప్పు మల్లేష్, దార్ల రాములమ్మ, కె.చిన్నపెద్దయ్య, కె.రాజు, జిల్లా తానమ్మ, గౌరిగ రాములమ్మ, బొడ్డుపల్లి సత్తెమ్మ, గట్టు యాదయ్య, ఇటికాల శేఖర్ రెడ్డి, సిద్దిగారి రాములు, వరికుప్పల సుగుణమ్మ లాంటి 13 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ %-% “ఇంటిని నిర్మించుకునే అవకాశం లేని పరిస్థితిలో ప్రభుత్వం మాకు ఇల్లు మంజూరు చేయడం నిజంగా ఆశాజ్యోతి లాంటి విషయమని” అన్నారు. ముఖ్యంగా తమ పిల్లల భవిష్యత్తుకు ఇది ఒక అద్భుత అవకాశం అని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇటికాల జగన్ రెడ్డి, తెలుగవల్ల మల్లేష్, గౌరిగ మల్లేష్, గజ్జ కృష్ణయ్య తదితరులు పాల్గొని లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం గ్రామస్థుల హర్షధ్వానాలతో, ప్రభుత్వ పథకాలపై నమ్మకంతో విజయవంతంగా ముగిసింది.




## ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### ఇందిరమ్మ రాజ్యంలోనే పేదవాడికి న్యాయం జరుగుతుంది

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో మద్దూరి వరలక్ష్మి మద్దూరి శ్రీనివాస్ ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న సీనియర్ నాయకులు కేజె ప్రసాద్ గ్రామ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కడల భాస్కర్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు హైతవాద రాజేందర్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు ఎన్ బాలరాజ్ గోల్కొండ శ్రీనివాస్ విద్యా కమిటీ చైర్మన్ గ్రామ పెద్దలు మద్దూరి చంద్రయ్య మద్దూరి చంద్రమోహన్ మాధురి పద్మారావు ఎలిటం బిక్షపతి తదితరులు పాల్గొనడం జరిగింది..

## తప్పిపోయిన బర్రెలు

మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో నూకల రాజిరెడ్డి అనే రైతువి రెండు పెద్ద ముర్ర జాతి బర్రెలు మరియు ఒక పేయ్య, ఈ మూడు కలిపి సోమవారం సాయంత్రం మేత మీసే క్రమంలో తప్పిపోయాయని రైతు నూకల రాజిరెడ్డి తెలిపారు, ఎవరికైనా కనిపించిన ఈ ఫోన్ నెంబర్ కు 9908451866 సమాచారం అందించవలసిందిగావిజ్ఞప్తి చేశారు తెలిపిన వారికి తగిన నగతు బహుమతి అందించబడునని అన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వినియోగదారులకు నాన్యమైన సేవలు అందించాలి ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్ ఘన్‌పూర్, మే 28, (మనసాక్షి గొంతుక):** విద్యుత్ అధికారులు వినియోగదారులకు నాన్యమైన సేవలు అందించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలో బుధవారం ఆపరేషన్ డివిజన్, ఈఆర్ఓ కార్యాలయ భవన నిర్మాణం, చిల్పూర్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 800 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని అందులో భాగంగా బుదవారం భూమి పూజ చేసుకోవడం సంతోషదాయకమని తెలిపారు. నియోజకవర్గంలో ఒక్కో సబ్ స్టేషన్ ను 2కోట్ల 50లక్షలతో నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 10 కోట్లతో నూతన సబ్ స్టేషన్ లు, మరో మూడు సబ్ స్టేషన్ లను త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్పీడీసీఎల్ ద్వారా 45 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గృహ జ్యోతి పథకం ద్వారా పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుందని వెల్లడించారు. 45 వేల కుటుంబాలకు జీరో బిల్లు ద్వారా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో 33/11 కేవీ లైన్లు గృహాలపై నుండి వెళ్లడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయారని ఆవేదనవ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి గ్రామంలో గృహాలపై నుండి వెళ్లిన 33/ 11 కెవి తీగలను ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు కృషి చేస్తానని స్పష్టంచేశారు. విద్యుత్ అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజల ప్రశంసలు అందుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఎస్ఈ వేణుమాధవ్, ఎస్ఏఓ జయరాజ్, డిఈ వై రాంబాబు, ఏడిఈ పి రణధీర్ రెడ్డి, పాలకుర్తి ఏడిఈ శ్రీనివాస్, సివిల్ ఏడిఈ ముమ్తాజ్ హుస్సేన్, ఈఆర్ఓ రమేష్, ఏఈలు శంకర్, కాంగ్రెస్ నేతలు చింతకుంట్ల నరేందర్ రెడ్డి రాపోలు శివచరణ్ రెడ్డి, ఎన్నకూస కుమార్, తదితరులు పాల్గొన్నారు.





